# మంచిపనులు చేశాం..మళ్లీ గెలిపించండి

**● బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్**



ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్/ ఖైరతాబాద్/ హిమాయత్‌నగర్, నవంబర్ 28: ఎన్నికలకు ముందు వచ్చి డబ్బుతో ఓట్లు కొనాలనుకునే పార్టీలకు, నాయకులకు బుద్ధి చెప్పేలా ఖైరతాబాద్ నియోజకవర్గం ప్రజలు తీర్పును ఇవ్వనున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మంగళవారం జూబ్లీ హిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని గౌతమ్‌నగర్ చౌరస్తాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ 18 బస్తీలతో పాటు ఇందిరానగర్, జవహర్‌కాలనీ, దుర్గాభవానీనగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, గురుబ్రహ్మనగర్ బస్తీలకు చెందిన వేలాది మంది పాల్గొన్న ఈ రోడ్ షోలో దానం నాగేందర్ మాట్లాడుతూ..గత తొమ్మిదిరన్న ఏండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుకోని ఇల్లు లేదని, ప్రతి బస్తీలో రోడ్లు, డ్రైనేజీ , మంచినీటి సమస్యలను పరిష్కరించిన తర్వాత ఓట్లు అడిగేందుకు మీ ముందుకు వచ్చామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా నియోజకవర్గంలో సుమారు 3,500 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చామని, సుమారు 3వేలమందికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ప్రొసీడింగ్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు. చేసిన పనులు చెప్పుకుని తాము మరోసారి ప్రజల ఆశీర్వాదాలు కోరుతున్నామని, ఇతర పార్టీల అభ్యర్థులు కేవలం ఎన్నికలవేళ వచ్చి ఓటుకు రూ.2వేలు పంపిణీ చేస్తూ సంతలో పశువులను కొన్నట్లు కొనాలనుకుంటున్నారని ఆరోపించారు. ఐదేండ్ల తర్వాత వచ్చి రెండు వేలు ఇచ్చే నాయకులు కావాలా.. నిరంతరం ప్రజల్లో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకున్న దానం నాగేందర్ కావాలో తేల్చుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, మార్పు కోసం అంటూ పొరపాటున వేరే పార్టీలకు ఓటేస్తే దారుణంగా మోసపోతారని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు పలికి డబ్బులతో వచ్చిన నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ రోడ్ షోలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన బైకు ర్యాలీ నయా జోష్ నింపింది. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీలో పాల్గొని హోరెత్తించారు. నెక్లెస్‌రోడ్, తెలంగాణ అంబేద్కర్ సచివాలయం, లక్డీకాపూల్ (విరాట్ హోటల్ లేన్), వార్డు కార్యాలయం, బడా గణేశ్, రైల్వేగేటు, చింతలబస్తీ, పంజాగుట్ట మీదుగా సాగింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, మన్నె కవిత, వెల్దండ వెంకటేశ్, మహాలక్ష్మి రమణ్ గౌడ్, బీఆర్ఎస్ ఖైరతాబాద్, సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎస్‌కె అహ్మద్, నాయకులు మహేశ్ యాదవ్, ప్రవీణ్, శ్యామ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్‌తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



ఫిలింనగర్‌లోని గౌతమ్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్



చింతల్‌బస్తీలో నిర్వహించిన బైకు ర్యాలీలో పాల్గొన్న దానం నాగేందర్



హిమాయత్‌నగర్‌లో జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్న దానం నాగేందర్



దానం నాగేందర్ నిర్వహించిన రోడ్ షోలో పాల్గొనేందుకు వచ్చిన అశేష జనవాహిని



బంజారాహిల్స్‌లో నిర్వహించిన బైకు ర్యాలీలో పాల్గొన్న దానం నాగేందర్



ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం మీదుగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, పార్టీ శ్రేణులు

**BEFORE THE HON'BLE R.R. DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT L.B. NAGAR**

**C.C. No. 146 OF 2023**

Between:
S. Augustin Reddy
R/o Shadnagar. ... Complainant
AND
Make My Trip India (P) Ltd..
O/o. Gurugram, Harayana and another
..Opposite Parties

To
Air Canada
# 6-3-866, Mekins Maheshwari Plaza,
Green Lines, Ameerpet
Begumpet, Hyderabad-500016,
Rep by its authorised Signatary.

Please take notice that the above named Petitioner filed the case against you and the same is posted to 11-12-2023 for your appearance either yourself or through an advocate at 10.30 am before The Hon'ble DISTRICT CONSUMER REDRESSAL COMMISSION RANGAREDDY (District Court Complex) at L.B.Nagar failing which the matter will be decided in your absence according to law.

**// By the orders of the Hon'ble DISTRICT CONSUMER REDRESSAL COMMISSION RANGAREDDY AT L.B.NAGAR //**

**Sd/- Nerusu Srinivasa Rao**
Advocate
DSNR, Hyderabad
Cell: 9848030913